తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

గురువారం, జనవరి 22, 2026 | సంపుటి-2 సంచిక-33 పేజీలు-10

The Largest Readers Local Digital Daily


## ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తాం

- క్షేత్ర స్థాయి పరిశీలన చేపడతాం.. డీఎల్పీఓ యాదయ్య
- సిరి కథనానికి స్పందించిన డీఎల్పీఓ
- అనుమతులకు విరుద్ధంగా గోడలు గేటు ఏర్పాటుపై కథనం






2





# సర్కారు భూమిలో అక్రమ నిర్మాణాలు!

- ఎస్ జీ స్నాక్స్ దురాగతాలకు పరాకాష్ట
- పాలకుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు ?
- పంచాయతీ నోటీసులు బేఖాతర్..నిర్మాణాలు కొనసాగింపు

## అధికారుల తీరుపై స్థానిక ప్రజల్లో ఆగ్రహం

సర్కార్ భూమిలో కబ్జాదారుల ఆడింది ఆట.. పాడింది పాటగా మారుతుంది... అధికారులు హెచ్చరికలు జారీచేసినా బేఖాతర్ చేస్తూ ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారు.. సామాన్యులు గజం భూమి కబ్జా చేస్తే ఆగమేఘాల మీద ఉరుకులు పరుగులు పెడుతూ సర్కారు భూమి కబ్జాకు గురైందంటూ ఆపసోపాలు పడే అధికారులు బడా నేతలు యదేచ్చగా సర్కారు స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నా కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలం చెందుతున్నారు. పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసినా పట్టించుకోకపోవడం వారి దౌర్జన్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. చిన్నశంకరంపేట మండలం కామారం శివారులో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్న విషయంపై సిరి ప్రత్యేక కథనం...

(డి.జి.శ్రీనివాసశర్మ)
రామాయంపేట, (సిరిన్యూస్):

3




PRAJAVANI RECEIPT

Received grievance petition from Sri P. Yadagiri

Collectorate, Medak.

Signature of the Receiver


PRAJAVANI RECEIPT

Received grievance petition from Sri P. Yadagiri yadav

Collectorate, Medak.

Signature of the Receiver



## సీఎంఆర్ బియ్యం తరలింపు అక్రమమా సక్రమా?

- అన్నపూర్ణ రైస్ మిల్ లారీ లోడ్..
- రాత్రి పూట బియ్యం తరలించడంపై అనుమానాలు
- ఎలాంటి అనుమతి ఇవ్వలేదు.. డీఎం జగదీష్
- అక్రమమని తెలిస్తే విచారణ జరిపిస్తాం






4



# గెలుపు గుర్రాల వేట!

- సర్వేలతో రంగంలోకి దిగిన ముఖ్య నేతలు
- బలమైన అభ్యర్థి అయితే ఇతర పార్టీల నుంచి తీసుకునే ప్రయత్నం
- ఓడిపోయే పరిస్థితి ఉంటే సిట్టింగ్లకు నో చాన్స్
- చైర్మన్ స్థానాలు సాధించడమే లక్ష్యంగా ప్రధాన పార్టీల వ్యూహం
- టికెట్లపై హామీ కోసం నేతల చుట్టూ ఆశావహుల ప్రదక్షిణ

4

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్) : మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ఆయా పార్టీలు బలమైన అభ్య ర్థుల కోసంవేట మొదలుపెట్టాయి. టికెట్లు ఆశిస్తున్న వారిలో ఎవరికి టికెట్ ఇస్తే గెలువగలుగుతారు.. వారి బలాబలాలు ఏంటనే విషయాలపై ఆరా తీయడంతో పాటు సర్వేలతో నేతలు రంగంలోకి దిగుతున్నారు. ఇతర పార్టీల్లో ఉన్న బలమైన వ్యక్తులను తమ పార్టీలోకి తీసుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలతో మున్సిపాలిటీలను దక్కించుకునే లక్ష్యంతో ప్రణాళికలు రచిస్తున్నారు.



## సర్వే ఆధారంగానే టికెట్లు డిసైడ్ చేస్తాం

- మ్యాచ్ ఫిక్సింగ్లకు పాల్పడితే శాశ్వతంగా సస్పెండ్ చేస్తాం
- అభ్యర్థులను గెలిపించే బాధ్యత కాంగ్రెస్ క్యాడర్పై ఉంది
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు

5




# ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తాం

- క్షేత్ర స్థాయి పరిశీలన చేపడతాం.. డీఎల్పీఓ యాదయ్య
- సిరి కథనానికి స్పందించిన డీఎల్పీఓ
- అనుమతులకు విరుద్ధంగా గోడలు గేటు ఏర్పాటుపై కథనం



**నార్సింగి, జనవరి 21 (సిరి న్యూస్) :** శంఖాపూర్ గ్రామం లోని శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ వారి వెంచర్ లో అనుమతులకు విరుద్ధంగా గోడలు, గేటు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు పెడుతున్న విషయానికి సంబంధించి ఈ నెల 21 న "సిరి న్యూస్" లో " ఇచ్చిన నోటీసు గడువు దాటినా వెంచర్ పై చర్యలు శూన్యం" శీర్షిక తో వచ్చిన వార్త పై డీ.ఎల్.పీ.ఓ యాదయ్య స్పందించారు. నోటీసు లో ఇచ్చిన గడువు దాటినా చర్యలు తీసుకోకపోవడం పై స్థానిక విలేఖరులు డీపీఓ యాదయ్య ను సంప్రదించగా ఈ వారంలో క్షేత్ర స్థాయి లో పర్యటించి విచారణ చేస్తానని అన్నారు. అన్న మాట ప్రకారం బుధవారం వెంచర్ ను సందర్శించి విచారణ చేపట్టారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ వెంచర్ లో గోడలు, గేటు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు డీపీఓ యాదయ్య ఆదేశాల మేరకు విచారణ చేపట్టారని తెలిపారు. వెంచర్ లో గేటు, చుట్టూ గోడలు ఏర్పాటు చేసిన విధానాన్ని పరిశీలించానని, ఫిర్యాదు చేసిన రైతుల తో మాట్లాడి వారి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని అన్నారు. సందర్శన పై ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీఓ అంజి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మౌనిక, స్థానిక రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



### కొసమెరుపు :

ఫిర్యాదు అందిన వెంచర్ నక్షా కు బదులు ఇతర వెంచర్ కు సంబంధించిన నక్షా ను కు పరిశీలన కోసం పంపగా క్షేత్ర స్థాయిలో ఆ నక్షా సరిపోలక పోవడం తో అనుమానం వచ్చి పంచాయతీ కార్యదర్శి ని ప్రశ్నించగా నక్షా పంపడంలో తప్పు జరిగిందని జవాబు ఇచ్చారు. కనీస అవగాహన లేకుండా కార్యదర్శి ప్రవర్తించడం పట్ల అక్కడ ఉన్న రైతులు ప్రజలు విస్మయం చెందారు. డీ.ఎల్.పీ.ఓ సమక్షంలోనే రైతులు పంచాయతీ కార్యదర్శి మౌనిక వెంచర్ నిర్వహుల పక్షాన ప్రవర్తిస్తున్నారని, వారికే వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.



సిరి

## ఇచ్చిన నోటీసు గడువు దాటినా వెంచర్ పై చర్యలు శూన్యం

- కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న అధికారుల మమకారం

**నార్సింగి, జనవరి 20 (సిరి న్యూస్) :** శంఖాపూర్ లోని సర్వే నం 278 పీ, 279 పీ లో శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ వారి వెంచర్ లో అనుమతులకు విరుద్ధంగా గోడలు, గేటు ఏర్పాటు చేసి స్థానిక రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సమస్య పరిష్కరించాలని రైతులు ప్రజా వాణి లో కలెక్టర్ కు, డీపీఓ కు వినతి పత్రాలు సమర్పించారు. సమస్య పరిష్కారం కోసం డీపీఓ యాదయ్య ఆదేశాల మేరకు ఈ నెల 7 న గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక వెంచర్ గేటు పై నోటీసులు అంటించారు. ఆ నోటీసులో వెంచర్ కు ఎల్.ఆర్.ఆర్.ఓ.సీ. నం 14/2014 /ఈ పీ/డీ టీ సీ పీ ఓ /మెదక్ డేట్ 13/02/2024 ప్రకారం అనెక్జర్ లోని క్రమ సంఖ్య 8 లో ఓపెన్ వెంచర్ గా అనుమతులు ఉన్నాయని, అనుమతులకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన గేటు, గోడలు రెండు రోజులలో తొలగించించాలని లేకపోతే పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టంగా పేర్కొన్నారు. నోటీసు పై స్పందించిన వెంచర్ నిర్వాహకులు ఆ నోటీసుకు జవాబుగా తాము గోడలు తమ ఆస్తికి రక్షణగా ఏర్పాటు చేసుకున్నామని, రైతుకు రాకపోకల కోసం ఇబ్బందులు కలగకుండా గేటు తాళం చెవులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అప్పజెప్పామని ఇచ్చిన నోటీసుకు సంబంధం లేకుండా ఈ నెల 9 న జవాబు ఇచ్చారు. నోటీసులో పేర్కొన్న విషయానికి సంబంధం లేకుండా ఇచ్చిన జవాబు కు, అధికారిక నోటీసు ప్రకారం గోడలు, గేటు తొలగించాలని పేర్కొన్నా ఆ విషయమై అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై సర్వత్రా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాధారణ ప్రజలు చిన్న తప్పిదం చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకోవడం లో అధికారులు చూపే తొందర, శ్రద్ధ నియమాలకు, పొందిన అనుమతులకు విరుద్ధంగా గోడలు, గేటు ఏర్పాటు చేసిన వెంచర్, వెంచర్ నిర్వాహకుల పై అధికారులకు ఎందుకంత మమకారమో అర్థం అవ్వడం లేదని చర్చించుకుంటున్నారు. అధికారులు రెండు రోజుల గడువును పేర్కొంటూ నోటీసులు పంపి 13 రోజులు గడిచినా, నోటీసుకు సంబంధం లేకుండా వెంచర్ నిర్వాహకులు పంపిన జవాబు అంది 11 రోజులు దాటినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై స్థానిక విలేఖరులు డీ.ఎల్.పీ.ఓ యాదయ్య ను వివరణ కోరారు. ఈ వారంలో తానే స్వయంగా వెంచర్ ను సందర్శించి తగిన చర్యలు తీసుకుంటానని అన్నారు. రైతులకు దారి సమస్య (వెంచర్ గేటు, గోడలు) ఏర్పడి దాదాపు మూడు నెలల కాలం దాటినా పరిష్కారం కానీ సమస్య ఇప్పుడు డీ.ఎల్.పీ.ఓ యాదయ్య పరిష్కారం చేస్తారా అన్నది వేచి చూడాల్సిన విషయం.

21 Jan 2026 - Page 10
epaper.siridaily.com





సర్కార్ భూమిలో కబ్జాదారుల ఆడింది ఆట.. పాడింది పాటగా మారుతుంది... అధికారులు హెచ్చరికలు జారీచేసినా బేఖాతర్ చేస్తూ ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారు.. సామాన్యులు గజం భూమి కబ్జా చేస్తే ఆగమేఘాల మీద ఉరుకులు పరుగులు పెడుతూ సర్కారు భూమి కబ్జాకు గుర్రైందంటూ ఆపసోపాలు పడే అధికారులు బడా నేతలు యదేచ్ఛగా సర్కారు స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నా కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలం చెందుతున్నారు. పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసినా పట్టించుకోకపోవడం వారి దౌర్జన్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. చిన్నశంకరంపేట మండలం కామారం శివారులో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్న విషయంపై సిరి ప్రత్యేక కథనం...

# సర్కారు భూమిలో అక్రమ నిర్మాణాలు!

### ఎస్ జీ స్నాక్స్ దురాగతాలకు పరాకాష్ట

### పాలకుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు ?

### పంచాయతీ నోటీసులు బేఖాతర్..నిర్మాణాలు కొనసాగింపు

## అధికారుల తీరుపై స్థానిక ప్రజల్లో ఆగ్రహం

**(డి.జి.శ్రీనివాసశర్మ)**
**రామాయంపేట, జనవరి 21 (సిరిన్యూస్):**

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండల పరిధిలోని కామారం గ్రామ శివారులో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు జరుగుతున్న ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. పేదలకు ఒక గుంట భూమి ఇవ్వని ప్రభుత్వం, కోట్ల వ్యాపారం చేసే పారిశ్రామికవేత్తకు మాత్రం ఓ ఎకర ప్రభుత్వ భూమినీ నిర్మాణానికీ సౌకర్యం కల్పిస్తుందా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### పంచాయతీ నోటీసులు బేఖాతరు,.. కొనసాగుతున్న పనులు...

కామారం గ్రామపంచాయతీ ఈ ఏడాది సెప్టెంబర్ 20, నవంబర్ 22 తేదీల్లో ఎస్‌జీ స్నాక్స్ కంపెనీకి నోటీసులు జారీ చేసింది. "నిర్మాణం ప్రభుత్వ భూమిలో కాదని నిరూపించాలని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొంది. డిసెంబర్ 8న కూడా మరోసారి నోటీసు ఇస్తూ, "ప్రభుత్వ భూమిలో చేపట్టిన నిర్మాణాలు తక్షణం తొలగించాలని సూచించగా, ఆ సంస్థ మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా యథేచ్ఛగా నిర్మాణ పనులు కొనసాగిస్తూ, అధికార వ్యవస్థను బహిరంగంగా అవమానపరుస్తోంది.

### ప్రజల మండిపాటు.. అధికారుల మౌనం

"ఒక పేదవాడు చిన్న ఇల్లు కట్టుకుంటే బుల్డోజర్లు దిగిపోతాయి, కానీ ఇక్కడ వందల కోట్ల వ్యాపారం చేసే వారు భూమి ఆక్రమిస్తే అధికారులు మౌనంగా ఉంటారా?" అని ప్రజలు ఆగ్రహిస్తున్నారు. ప్రభుత్వ భూములను, ఆస్తులను కాపాడాల్సిన అధికారులు ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదు. గ్రామస్థులు దీనిపై పెద్దఎత్తున చర్చిస్తూ, రాజకీయ అండతోనే ఈ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ప్రజలకా, అధికార మదంలో మునిగిన వ్యాపారవేత్తలకా?" అనే ప్రశ్న మళ్లీ గట్టిగా వినిపిస్తోంది. "నోటీసులు ఇచ్చినా నిలిపివేయలేకపోతే, అధికారులు ఎందుకు ఉన్నారు? పంచాయతీ పరువు ఒక కంపెనీ చేతులలో ఎందుకు పడుతుందో చెప్పాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

### ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికుల డిమాండ్

జిల్లాస్థాయి అధికారులు ఇప్పటికైనా మేల్కొని, ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూమిని రక్షించే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


PRAJAVANI RECEIPT
Dated: 16/12/24
Received grievance petition from Sri
R/o Kamaram village Mandal
regarding during the prajavani conducted in
Collectorate, Medak.
Signature of the Receiver


PRAJAVANI RECEIPT
Dated: 15/09/2025
Received grievance petition from Sri P. Yadagiri yadav
R/o village Mandal
regarding during the prajavani conducted in
Collectorate, Medak.
Signature of the Receiver






# గెలుపు గుర్రాల వేట!

- సర్వేలతో రంగంలోకి దిగిన ముఖ్య నేతలు
- బలమైన అభ్యర్థి అయితే ఇతర పార్టీల నుంచి తీసుకునే ప్రయత్నం
- ఓడిపోయే పరిస్థితి ఉంటే సిట్టింగ్లకు నో చాన్స్
- చైర్మన్ స్థానాలు సాధించడమే లక్ష్యంగా ప్రధాన పార్టీల వ్యూహం
- టికెట్లపై హామీ కోసం నేతల చుట్టూ ఆశావహుల ప్రదక్షిణ

**మెదక్ ప్రతినిధి:జనవరి 21(సిరి న్యూస్):** ఉమ్మడి మెదక్ జిల్లాలోని 19 మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. అత్యధిక స్థానాలను దక్కించుకునేందుకు బలమైన అభ్యర్థుల కోసం ఆరా తీస్తున్నాయి. వార్డుల్లో ఎవరికి ఎంత బలం ఉందనే అంచనాలు వేస్తున్నాయి. ఇప్పటికే రిజర్వే షన్లు ఖరారైనందున గతంలో ఉన్న వార్డుల రిజర్వే షన్లు చాలా వరకు మారిపోయాయి. దీంతో కొత్త రిజర్వేషన్ల ప్రకారం ఎవరిని పోటీలోకి దింపితే విజయం సాధిస్తారనే దానిపై ఆరా తీస్తున్నాయి. అయితే ఇప్పటికే టికెట్ల కోసం మంత్రులు, ఎమ్మెల్యే లు, ముఖ్య నేతల చుట్టూ ఆశావహులు ప్రదక్షిణలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలో టికెట్లను ఆశిస్తున్న వారి సంఖ్య అధికంగా ఉంది. కొన్ని వార్డు ల్లో ఇద్దరు, ముగ్గురు టికెట్లను ఆశిస్తున్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ లోనూ అక్కడక్కడ టికెట్ల కోసం ఇద్దరు చొప్పున పోటీ పడుతున్న పరిస్థితి నెలకొంది.

### ఇతర పార్టీలపైనా దృష్టి

కొన్ని వార్డుల్లో తమ పార్టీ అభ్యర్థులు బలహీనంగా ఉంటే.. ఇతర పార్టీల నుంచి బలమైన వ్యక్తులను పార్టీలోకి తీసుకుని బరిలోకి దింపే ఆలోచనలో అధి కార, ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయి. మున్సిపాలిటీల్లోని ఏయే వార్డుల్లో ఎవరు విజయం సాధిస్తారు? ఎవరు బలహీనంగా ఉన్నారనే దానిపై సర్వేలు చేస్తున్నా యి. పార్టీ అభ్యర్థులు బలహీనంగా ఉన్న చోట కొత్త వ్యక్తులను బరిలోకి దింపే ఆలోచనలు చేస్తున్నాయి.

### సిట్టింగ్ లను పక్కన పెట్టే ఆలోచన

ఉమ్మడి జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల్లో చాలా వార్డుల్లో సిట్టింగ్ కౌన్సిలర్లు గెలిచే పరిస్థితి తక్కువగా ఉంది. అలాంటి చోట్ల సిట్టింగ్ లను పక్కన పెట్టి కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్న ఆలోచనలో ప్రధాన పార్టీలు ఉన్నాయి. గెలుస్తారనుకున్న వార్డుల్లో ఇప్పటికే పని చేసుకోమని ఆయా అభ్యర్థులకు సమాచారం ఇచ్చాయి. బలహీనంగా ఉన్న చోట మాత్రం ఎటూ తేల్చడం లేదు.

### పాత వారికే ఇవ్వాలని పట్టు

ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల్లో గెలిచే సత్తా ఉన్నా, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కు మధ్యలో వచ్చారన్న సాకుతో కొందరి టికెట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీలోని కొంత మంది నాయకులు అడ్డుపడుతున్నారు. వారికి టికెట్లు ఇవ్వొద్దని, మంత్రులు, ఎమ్మెల్యేలకు చెబుతున్నారు. గెలిచినా, ఓడినా మొదటినుంచి పార్టీని పట్టుకొని ఉన్నవారికే టికెట్ ఇవ్వాలని పట్టు పడుతున్నట్లు తెలిసింది.

ఉమ్మడి జిల్లాలోని 19 మున్సిపాలిటీల్లో చైర్మన్ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ఆయా పార్టీలు వ్యూహాలను రచిస్తున్నాయి. అందు కోసమే నేతలు ఎక్కడికక్కడ వార్డుల్లో పర్యటనలు చేస్తూ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. ఒక్కోసారి.. ఒక్క వార్డును కోల్పోయినా చైర్మన్ పీఠం దక్కించుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ నేపథ్యంలో అన్ని స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యంగా నాయకులు సిద్ధమవతున్నారు. ఆయా మున్సిపాలిటీల్లో చైర్మన్ అభ్యర్థి విషయంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. సర్వేలో ప్రతికూలంగా వస్తే అలాంటి వారిని పక్కన పెట్టి మరొకరి కోసం అన్వేషిస్తున్నారు.

### చైర్మన్ స్థానాల పైనే ప్రత్యేక దృష్టి



## సీఎంఆర్ బియ్యం తరలింపు
# అక్రమమా సక్రమా?







**కొల్చారం డిసెంబర్ 21( సిరి న్యూస్):** కొల్చారం మండలం రాంపూర్ లోని అన్నపూర్ణ రైస్ మిల్ నుంచి బుధవారం అక్రమంగా సీఎంఆర్ బియ్యం తరలిస్తున్నారన్న.. విశ్వసనీయ సమాచారం మేరకు రైస్ మిల్ వద్దకు వెళ్లి చూడగా లారీలో లోడ్ చేసిన బియ్యం తరలింపుకు సిద్ధంగా ఉంచారు. ఈ విషయమై రైస్ మిల్ యాజమానిని అడగగా.. తన రైస్ మిల్లులో సీఎంఆర్ ఆడించడం లేదని చిన్న ఘనపూర్ రైస్ మిల్క్ తరలిస్తున్నామని సమాధానం ఇచ్చారు.. వేరే రైస్ మిల్ తరలింపునకు అనుమతులు ఉన్నాయా? అని ప్రశ్నించగా లేదు మ్యూచువల్ అండర్స్టాండింగ్ లోనే తరలిస్తున్నామని ఆయన చెప్పడం గమనార్హం.. ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రిపూట బియ్యం తరలించడంలో మతలబేంటో రైస్ మిల్ యాజమాన్యానికి, అధికారులకే తెలియాలి.. ఇదే విషయమై పౌరసరఫరాల శాఖ *డిఎం జగదీష్ ను* వివరణ కోరగా మేము రైస్ మిల్ నుంచి తరలించడానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఒకవేళ తరలించాల్సి వచ్చిన అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. ఈ విషయం వాస్తవమైతే ఏఎస్ఓ ద్వారా టీమ్. విచారణ జరిపి వివరాలు వెల్లడిస్తామని అన్నారు.




# సర్వే ఆధారంగానే టికెట్లు డిసైడ్ చేస్తాం

- మ్యాచ్ ఫిక్సింగ్‌లకు పాల్పడితే శాశ్వతంగా సస్పెండ్ చేస్తాం
- అభ్యర్థులను గెలిపించే భాధ్యత కాంగ్రెస్ క్యాడర్‌పై ఉంది
- టికెట్లురాని వారు ఆందోళన చెందవద్దు
- నామినేటెడ్ పోస్టుల్లో వారికి న్యాయం చేస్తాం
- జిల్లాలోని నాలుగుమున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురావేస్తాం
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు

**మెదక్ ప్రతినిధి:జనవరి 21(సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల్లో సర్వే ఆధారంగానే అభ్యర్థులకు టికెట్లు డిసైడ్ చేస్తామని, ఇప్పటికే ఒకసారి సర్వే పూర్తి అయిందని, ఇంకా సర్వేలు నిర్వహిస్తున్నామని మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనం పల్లి హన్మంత రావ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నుంచి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో కలిసి బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మైనం పల్లి హన్మంత రావ్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ లపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.మ్యాచ్ ఫిక్సింగ్ లకు పాల్పడితే పార్టీ నుంచి శాశ్వతంగా తొలగిస్తామని హెచ్చరించారు. గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులుంటే ఈ రోజు పార్టీలో చేరిన టికెట్లు ఇస్తామన్నారు. టికెట్లు రాని సీనియర్లు ఆందోళన చెందవద్దని, వారికి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామన్నారు. మంచి మెజార్టీ తో గెలిస్తే సీఎం తో మాట్లాడి మరిన్ని నామినేటెడ్ పోస్టులు తీసుకవస్తానన్నారు. అభ్యర్థులను గెలిపించే భాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. ఎన్నికలు అయ్యే లోపు ఇతర పార్టీల నేతలతో మాట్లాడవద్దని సూచించారు. కాంగ్రెస్ దెబ్బకు హరీష్ రావ్ మెదక్ వైపు తొంగి చూడవద్దని, ఆ దిశగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రెండేళ్లలో మెదక్ నియోజక వర్గ అభివృద్ధి కి వందలాది కోట్ల రూపాయల నిధులు తెచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరువతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ ఇటీవల మెదక్ మున్సిపాలిటీకి రూ 85 కోట్లు అభివృద్ధి పనుల నిమిత్తం తీసుకొచ్చారన్నారు. ఏడుపాయల కు రూ 35కోట్లు, మెదక్ చర్చి కి రూ 30కోట్లు తెచ్చామని పనులు సైతం జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మున్సిపల్ మాజీ చైర్మన్ తోడుపు నూరి చంద్రపాల్, గూడూరి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్,సీనియర్ నాయకులు మ్యాడం బాలకృష్ణ, రాగి అశోక్,బొజ్జ పవన్, అరుణార్తి వెంకట రమణ,ఉప్పల రాజేష్ ముత్యాంగౌడ్, మున్నా, అఫ్జల్, దుర్గ ప్రసాద్,శంకర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్,దయా సాగర్, మధు, దేవులా తదితరులు పాల్గొన్నారు.

# కోవర్టుల పేరుతో మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణ

- ఇతర పార్టీలతో లోపాయి కారీ ఒప్పందం పెట్టుకోవద్దు
- మెదక్, రామాయంపేట మున్సిపల్ లో జెండా ఎగరేస్తాం

**రామాయంపేట, జనవరి 21 సిరి న్యూస్) :** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి మ్యాచ్ ఫిక్సింగ్, లోపాయికారీ ఒప్పందాలు సహించేది లేదని, ఒకవేళ అలాంటి వారు ఉన్నట్టయితే కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తామని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సంచలన ప్రకటన చేశా రు. రామాయంపేట మండలంలోని సుతార్పల్లి, శివా యపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ తరపున గెలిచిన సర్పం చులు పెండెల మమత రవీందర్ ,మద్దూరీ సునీల్ బుధవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పట్టణములోని శారదా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సుతార్ పల్లి, శివాయిపల్లి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇతర రాజకీయ పార్టీల నేతలతో సన్నిహి తంగా ఉండకూడదని, మనకు పార్టీ ముఖ్య మని, దాని దృష్టి పెట్టుకొని కార్యకర్తలు నాయకులు నడుచుకోవాలనీ ఆయన ఆదేశించారు. ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేయడం, లోపాయి కారీ ఒప్పందాలు కుదుర్చుకోవడం, ప్రత్యర్థి పార్టీలకు మద్దతుగా వ్యవహరించడం వంటి చర్యలు పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని హనుమంతరావు హెచ్చరించారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని ఎలాంటి వెనుకడుగు లేకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వేదికపై



ఉన్న డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్కు సూచించారు. మున్సిపల్ ఎన్నికలు పార్టీ భవిష్యత్తును నిర్ణయించే కీలక దశ అని, ఈ సమయంలో ప్రతి ఒక్కరూ పార్టీ ప్రయోజనాలకే కట్టుబడి పనిచేయాలన్నారు. అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. పార్టీ పేరును దెబ్బతీసే చర్యలకు తావివ్వకుండా, క్రమశిక్షణతో వ్యవహరించాలని మైనంపల్లి హనుమంతరావు హితవు పలికారు. అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో వెనుకాడబోమని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజవాడ నాగరాజు, సరాఫు యాదగిరి ,మండల పార్టీ అధ్యక్షులు బండారి మహేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మహిపాల్ రెడ్డి , ఎనిశెట్టి అశోక్ గుప్తా, రమేష్ రెడ్డి, మైపాల్ రెడ్డి, చింతల స్వామి, డాకీ స్వామి, కల్వకుం టకు చెందిన చింతల స్వామితోపాటు ఆయా గ్రామాల సర్పంచ్లు కార్యకర్తలు పాల్గొన్నారు..







# ఎగుమతుల ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం సాధ్యం

**కౌడిపల్లి జనవరి 21 ( సిరి న్యూస్):** ఏ పీ ఈ డీ ఏ (అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ) అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద రైతులు, ఎఫ్‌పీఓల కోసం సేంద్రియ వ్యవసాయ సర్టిఫికేషన్, అగ్రి ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ ప్రక్రియలు, అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీడా తెలంగాణ రీజినల్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీ సుకేష్ పాల్గొని రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీడా పాత్ర, ఆర్గానిక్ సర్టిఫికేషన్ విధానం, అగ్రికల్చరల్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ చేసే విధానం, ఏపీడా స్కీమ్స్, అలాగే రైతులు, ఎఫ్‌పీఓలకు అందుబాటులో ఉన్న ఎక్స్‌పోర్ట్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమం రైతులు ఎఫప◌ీఓలు నేషనల్, ఇంటర్నేషనల్ మార్కెట్లలో తమ వ్యవసాయ ఉత్పత్తులను ఎక్స్‌పోర్ట్ చేయడానికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపిడీ, ఏటీఎంఏ రుద్ర మూర్తి, ఏడీఏలు విన్సెంట్ వినయ్ కుమార్, పుణ్యవతి, అలాగే కౌడిపల్లి, వెల్దుర్తి, కుల్చారం, చిలిప్చెడ్, మాసాయిపేట, నర్సాపూర్, శివ్వంపేట మండలాల అగ్రికల్చర్ అధికారులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు హాజరయ్యారు.

- **సేంద్రియ సర్టిఫికేషన్, అగ్రి ఎక్స్‌పోర్ట్ అవకాశాలపై రైతులకు అవగాహన**
- **ఏపీడా –అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా రైతులకు అవగాహన**
- **ఏపీడా తెలంగాణ రీజినల్ అసిస్టెంట్ మేనేజర్ సుకేష్**



## కొంతాన్‌పల్లిలో సీఎం కప్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం



**శివంపేట్ జనవరి 21 ( సిరి న్యూస్):** శివంపేట్ మండల్ కొంతాన్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా కొంతాన్‌పల్లి క్లస్టర్‌కు చెందిన గ్రామాల క్రీడా పోటీలను నేడు ఘనంగా ప్రారంభించారు. శివంపేట్ మండల్ తాజా మాజీ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామ్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం కొంతాన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాంరెడ్డి పరిశీలించారు. భోజన నాణ్యత, సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, పిల్లలతో కలిసి భోజనం చేశారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నిర్భయంగా చెప్పాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బొల్లారం కుమార్, గొల్ల యాదగిరి, వడ్ల లక్ష్మణ్, చాకలి శ్రీనివాస్, జంగం భూమలింగం, నాగరాజు తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బిక్షపతి మైసమ్మ దంపతుల ప్రచారం





**తూప్రాన్ జనవరి 21 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని మున్సిపాలిటీ పదవ వార్డు బ్రాహ్మణపల్లి వెంకటాపూర్ గ్రామానికి చెందిన వార్డుకు ఎస్సీ మహిళా రిజర్వేషన్ రావడంతో గత పదిహేను సంవత్సరాల నుండి టీఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ కీ కట్టుబడి ఎలాంటి ప్రలోభాలకు భయాలకు లొంగకుండా భయపడకుండా పార్టీని నమ్ముకొని పార్టీ కోసమే నిలబడి కష్టపడిన కార్యకర్తగా గుర్తింపు పొందిన బిక్షపతి మైసమ్మలకు ఎస్సీ రిజర్వేషన్ రావడంతో వారి కష్టానికి ప్రతిఫలంగా భావిస్తూ వారు కారు గుర్తుకే ఓటెయ్యాలి మమ్మల్ని గెలిపియాలని ప్రతి ఇల్లు వెళ్లి రాత్రి పగలు బావుల వద్ద పొలాలు షాపులు కంపెనీల వద్ద ఓటర్లను ప్రాధేయపడుతూ కారు గుర్తుకు ఓటేసి తమను భారీ మెజారిటీతో గెలిపించాలనిమీ కేసీఆర్ ఇచ్చిన పథకాలను మరువద్దని కారు గుర్తుకే ఓటేసి తమను గెలిపించాలని కోరుతున్న బిక్షపతి మైసమ్మ దంపతులు ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు

### తూప్రాన్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా

## గంగరాజు బాధ్యతల స్వీకరణ




**తూప్రాన్ జనవరి 21 సిరి న్యూస్):** తూప్రాన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా బాధ్యతలను బుధవారం రోజు రాత్రి చేపట్టిన వడ్ల గంగరాజు నేను బాధ్యతలు స్వీకరించాను తూప్రాన్ పోలీస్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటం నా ప్రధాన బాధ్యతగా భావిస్తున్నాను ఈ ప్రాంతంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలియజేస్తున్నాను రోడ్డు ప్రమాదాల నివారణ ఆస్తి నేరాల నియంత్రణ మహిళలు మరియు బలహీన వర్గాల రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తాము రాబోయే ఎన్నికలను ప్రశాంతంగా స్వేచ్ఛగా నిర్వహించడానికి ప్రజల సహకారం అత్యంత అవసరం పోలీస్ శాఖకు తూప్రాన్ ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని బాధ్యతలను చేపట్టిన అనంతరం మర్యాదపూర్వకంగా డి ఎస్ పి నరేందర్ గౌడ్ సీఐ రంగాకృష్ణ లను కలిసిన ఎస్ఐ గంగాధర్ చట్టం దృష్టిలో అంతా ఒకటే ఎవరికి ఎవరు చుట్టాలు కాదు అది గమనించాలి అందరూ ప్రజల సహాయ సహకారాలు అందించాలని కోరారు



# అక్కన్నపేటలో ఎంపీ రఘునందన్ రావు పర్యటన



- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం
- ఉపాధి హామీ పథకం (జిరామ్‌జీ) పై కూలీలకు అవగాహన

రామాయంపేట, జనవరి 21 (సిరి న్యూస్) : రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో బుధవారం నాడు మెదక్ ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. ఉపాధి హామీ పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తున్న దృష్ట్యా మెదక్ ఎంపీ రఘునందన్ రావు గ్రామంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కూలీలతో సమావేశం ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించారు. ఉపాధి హామీ పథకం పై కేంద్ర ప్రభుత్వం మీద రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తూ



ప్రజల్లో మెప్పు పొందాలని చూస్తున్నారని, అది ఎన్నటికీ సాధ్యపడ బోదని ఆయన తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉన్న వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు మానుకోవాలని రఘునందన్ రావు సూచించారు. అక్కన్నపేట ప్రాంత అభివృద్ధి కోసం శాయశక్తులకృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకముంచి ఎంపీగా గెలిపించినందుకు ఆయన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అక్కన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో కి వెళ్లి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక గంట పాటు ఉపాధ్యాయ నీ అవతారం ఎత్తి, విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు, మండల బిజెపి అధ్యక్షుడు నవీన్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు వెలుముల సిద్ధరాములు, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

- వెల్దుర్తి ఎస్సై రాజు




వెల్దుర్తి, జనవరి 21 (సిరి న్యూస్): రహదారిపై ప్రయాణం చేసే సమయంలో రోడ్డు నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని వెల్దుర్తి ఎస్ఐ రాజు అన్నారు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రం లోని ఎల్లమ్మగుడి వద్ద ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. బైక్ పై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు. ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపితే ప్రమాదాలకు గురవుతారని దానివల్ల కుటుంబం రోడ్డున పడుతుందని పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు 108కు ఫోన్ చేసి తక్షణమే సహాయం పొందగలరని తెలిపారు. పాదాచార్లకు కూడా ఇబ్బంది కలగకుండా రోడ్డుపై వాహనాలను నడపాలని కూడా తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు



పెద్ద శంకరంపేట జనవరి 21 సిరి న్యూస్) : పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ భక్త మార్కండేయ మందిరంలో మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో బుధవారం నాడు మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలిలు ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో పూజలు అభిషేకాలు తోపాటు ఆంజనేయునికి చంద్రం పెట్టి మార్కండేయుని దర్శించుకుని మొక్కుకున్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. గుజ్జరి పురుషోత్తం. గుజ్జరి నారాయణ. చందుపట్ల కృష్ణమూర్తి. వెంకట్ రాములు. సంగమేశ్వర్. నవీన్.అనంత స్వామి. వెంకటేశం. శాంత కుమార్. రాములు. నర్సింలు. మధు. శ్రీకాంత్. వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ధర్నాకు దిగివచ్చిన ప్రభుత్వం



నర్సాపూర్ జనవరి 21 (సిరి న్యూస్) : నర్సాపూర్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను బుధవారం అధికారులు సేకరించారు కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ డబుల్ బెడ్ రూమ్ వద్ద ధర్నా చేయడంతో ప్రభుత్వం లబ్దిదారులకు ఇవ్వడానికి సర్వే చేయడం శుభపరిమానమని ఎమ్మెల్యే ధర్నా చేయడంతో అధికారులు స్పందించారని పేద ప్రజలకు వెంటనే డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ తెలియజేశారు

# బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

- ఎంపీ రఘునందన్ రావు



నర్సాపూర్ జనవరి 21 (సిరి న్యూస్) :మున్సిపల్ ఎన్నికల భాగంగా నర్సాపూర్ పట్టణంలో బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రచారంలో పాల్గొనడం జరిగింది బిజెపి పార్టీ తరపున బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కేంద్రం ద్వారా మున్సిపాలిటీకిలకు వస్తున్న నిధుల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్ నూతన కౌన్సిలర్ అభ్యర్థులు, నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

# చెల్లిని ప్రేమించాడని
# యువకుడిని కొట్టిన సోదరులు



నర్సాపూర్ జనవరి 21 (సిరి న్యూస్) : హత్నూర మండలం లక్క తండాకు చెందిన దేవసోత్ దేవిసింగ్ (24), కంది మండలము బ్యాతోల్ గ్రామానికి చెందిన ఓ యువతి గత రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. మంగళవారం నర్సాపూర్ బస్టాండ్ దగ్గరకు మాట్లాడుకుందాము అని యువతి సోదరులు వాడిత్య వెంకటేష్, నరేష్, కార్తీక్, తరుణ్, పిలిచారు అనంతరం మధ్యాహ్నం TG15B7966 నంబర్ గల కారులో బలవంతంగా ఎక్కించుకొని కారులో కొట్టుకుంటూ అటవీ చాకరిమెట్ల ప్రాంతానికి తీసుకెళ్లారు అక్కడ బట్టలు విప్పి విపరీతంగా కర్రలతో కొట్టడంతో స్పృహ కోల్పోయి పడిపోవడంతో చనిపోయాడని భావించి ఆ నలుగురు అక్కడ నుండి పారిపోయారు తర్వాత స్పృహలోకి వచ్చిన దేవీ సింగ్ అక్కడి నుండి ఆటోలో సూరారం లో మల్లారెడ్డి హాస్పటల్ కి వెళ్లారు అనంతరం తన కుటుంబ సభ్యులకు ఫోన్ చెప్పగా చెప్పగా తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు.



మార్కండేయ జయంతి వేడుకలు మండల కేంద్రమైన శివంపేటలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. స్థానిక కోదండ రామస్వామి ఆలయంలో మార్కండేయ చిత్రపటానికి పూల మాలవేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు భిక్షపతి, సంఘం నాయకులు బొడ్డు రాజలింగం, శేరిపల్లి రాములు, బొడ్డు నర్సింలు, మురళి, శేరిపల్లి నర్సింలు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..
శివంపేట ( సిరి న్యూస్) :

# తూప్రాన్ మున్సిపల్ గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరవెయ్యాలి



- పార్టీ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు ఒక్కటై పనిచేయాలి

**తూప్రాన్ జనవరి 21 సిరి న్యూస్)** :తూప్రాన్ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ పట్టణంలో బుధవారం రోజు లింగారెడ్డి ఫంక్షన్ హాల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు సమావేం లో పాల్గొన్నారు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం ఆసరా పింఛన్ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు గృహ జ్యోతి గ్యాస్ సబ్సిడీ ఉచిత బస్సు ప్రయాణం అమలు విషయాలను ప్రజల లోకి తీసుకెళ్లాలని పార్టీ కోసం పనిచేసే నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని మున్సిపల్ ఎన్నికలలో అందరి సలహాలు సూచనలు విన్న తరువాతనే పార్టీ అభ్యర్థిని నిర్ణయిస్తుందని తూప్రాన్ మున్సిపల్ పైన కాంగ్రెస్ జెండా ఎగర వేయాలని అందరూ బాధ్యతగా నడుచుకోవాలని నర్సారెడ్డి ఆధ్వర్యంలో అరికెల సత్య నారాయణ నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని నంద్యాల రాధిక శ్రీనివాస 13వ వార్డు అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి ముందుకు వచ్చానని నాలాంటి యువ నాయకులు ఎంతోమంది రాధిక శ్రీనివాస్ ను గెలిపించడానికి కష్టపడుతామని నర్సారెడ్డి సమక్షంలో చేరారు అదేవిధంగా తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ మాజీ ఎంపీటీసీ కుమారుడు ప్రస్తుత ఇస్లాంపూర్ వార్డు మెంబర్ జవాండ్ల రాజు కార్యకర్తలు చేరడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న ఇస్లాంపూర్ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి శ్రీరాములు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు ఎలక్షన్ రెడ్డి భాస్కర్ రెడ్డి నంద్యాల శ్రీనివాస్ శ్రీకాంత్ రెడ్డి నారాయణ గుప్తా రవి గుప్తా విఠల్ రెడ్డి శ్రీధర్ రెడ్డి కొక్కొండ సాయి రెడ్డి లింగం కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో ఎన్నికల సంఘం నియమాలను పాటించాలి



- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**రామాయంపేట, జనవరి 21 సిరి న్యూస్)** : గురువారం రామాయంపేటలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీఓ రమాదేవితో కలిసి పరిశీలించారు. ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్‌లను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచనున్న బ్యాలెట్ పేపర్ల యొక్క భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, మూడు అంచెల భద్రత, అగ్నిమాపక పరికరాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కౌంటింగ్ హాల్‌లో టేబుళ్ల ఏర్పాటు, సిబ్బంది కూర్చునే విధానం, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఓట్ల లెక్కింపు పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# యువత క్రీడలల్లో రాణించాలి

- మ్యాచ్ ప్రైజ్ మనీ 30 వేలు

**కొల్చారం డిసెంబర్ 21 (సిరి న్యూస్)**: యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడలల్లో రాణించాలని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజినీ) అన్నారు. బుధవారం అప్పాజీపల్లి యువకులు తొలిసారి ప్రారంభించిన ప్రేమియర్ లీగ్ సీజన్ 1 లో విజేతలైన సన్ రైస్ టీమ్ కు మ్యాచ్ ప్రైజ్ మనీ 30,000 సర్పంచ్ నాయిని వెంకగౌడ్ (గజినీ) అందజేశారు. ఉపసర్పంచ్ చెలం నర్సింలు 6 వేలు, కొంగోటి వీరేషం 6 వేలు,వార్డ్ సభ్యులు సదాల నర్సింలు మన అఫ్ ది మ్యాచ్ ప్రైజెస్, వార్డ్ మెంబెర్ మానేపల్లి సావిత్రి 5 వేలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని యువకులు తమ ప్రతిభను చాటి మండల జిల్లా స్థాయిలో క్రీడలల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు ప్రతిష్ట లు తీసుకురావాలన్నారు. యువకులకు తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని సర్పంచ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం క్రీడలకు సంబందించిన స్థలాన్ని గుర్తించిన చదును చేయడతో పాటు అవసరమైన క్రీడా సామాగ్రిని సమాకుర్చు తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని అనునిత్యం దగ్గరుండి విజయవంతం చేసిన చింతల సురేందర్, ఏగొండ, సదాలరవి,దాది కృష్ణ. సదాల శీను లను అభినందించారు.




# సూరారంలో అభినందన సభ



**సదాశివపేట. జనవరి 21. (సిరి న్యూస్)**: సదాశివపేట మండలంలోని సూరారం సర్పంచ్ ముగ్గం పటేల్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి రావడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారన్నారు. సర్పంచ్ పటేల్ మాట్లాడుతూ తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మరియు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిల సహాయంతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి దిశగా తీసుకెళ్తారన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండలాధ్యక్షుడు చాట్ల సిద్దన్న, ఉప సర్పంచ్ హైమద్, వార్డ్ మెంబర్లు శ్రావణ్ గౌడ్ లక్ష్మయ్య, లక్ష్మి,రాజయ్య గౌడ్, కళింపటేల్, రాజు గౌడ్, బబ్లు పటేల్, అష్రాఫ్, నర్సింలు, నాగయ్య, రాకేష్, వివిధ గ్రామాల సర్పంచులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి



**కౌడిపల్లి జనవరి 21 ( సిరి న్యూస్)**: మండల కేంద్రమైన కౌడిపల్లిలో బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి పతాకావిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు రిటైర్డ్ ఎస్సై, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శేట్టయ్య రిటైర్డ్ ఫార్మసిస్ట్ పురుషోత్తం, జిల్లా పద్మశాలి సంఘం యువత ఉపాధ్యక్షుడు తిరుమలేష్, సంఘం నాయకులు పోల నవీన్, దుర్గయ్య భీమేష్ శ్రీనివాస్ వెంకటేశం శ్యాం కుమార్ రవి శ్రీనివాస్, కృష్ణ ఆంజనేయులు వీరేష్ నరేందర్ పురుషోత్తం తదితరు పాల్గొన్నారు.



# గత ఏడాది 654 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

- మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్



**మనోహరాబాద్, జనవరి 21. సిరి న్యూస్)** : ప్రమాదాల నివారణలో భాగంగా గత ఏడాది కాలంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో 654 కేసులు నమోదు చేసినట్లు మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు. అలాగే పెట్టి కేసులు 129, ఈ చాలన్ 19159 కేసులు విధించామని ఎస్ఐ తెలిపారు. ఈ నెలలో రోడ్డు భద్రత మాస ఉత్సవం సందర్భంగా అరీవ్, ఆలివ్ కార్యక్రమాలను మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీల్ వెహికల్ ఉన్న వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. రాంగ్ రూట్లో డ్రైవ్ చేయరాదని సూచించారు.

# నిమ్జ్ మౌలిక వసతుల పనులు అడ్డుకున్న రైతులు



■ పునరావాసం కల్పించి పనులు చేయాలి

**ఝరాసంగం జనవరి 21 సిరి న్యూస్ :** జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి (నిమ్జ్) ప్రాంతంలో పరిశ్రమలను నెలకొల్పడానికి రైతుల నుండి సేకరించిన భూమిలో మౌలిక వసతులను కల్పించడానికి ఎస్ఆర్ఆర్ అనే ప్రైవేట్ సంస్థ కాంట్రాక్ట్ దక్కించుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పనులు చేపట్టడానికి భూమిపూజ సైతం చేశారు. అందులో భాగంగా బుధవారం సదరు సంస్థ ఎల్గోయి గ్రామ శివారులో జేసీబీతో రోడ్డు నిర్మాణానికి భూమిని చదును చేసే పనులు చేపట్టింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ రైతులు అక్కడకు చేరుకుని జేసీబి పనులు నిలిపి వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే గ్రామ రైతుల నుండి దాదాపు 1800 ఎకరాల వ్యవసాయ భూమిని ప్రభుత్వం సేకరించిందని వారికి చట్టం ప్రకారం పునరావాసం కల్పిస్తామని నేటి వరకు కల్పించలేదన్నారు. రైతు కూలీల నష్ట పరాహారం చెల్లింపు విషయంలో తాత్సారంగా వ్యవహరిస్తున్నారని ఆవేదని వ్యక్తం చేశారు.54,125 సర్వే నెంబర్‌లో దాదాపు 30 మంది రైతులకు నేటి వరకు మొత్తానికే నష్టపరిహారం అందలేదన్నారు. ఈ విషయమై కోర్టులో కేసు నడుస్తుందని మాకు న్యాయం జరిగే వరకు పనులు చేపట్ట వద్దని రైతులు హెచ్చరించారు. సేకరించిన భూమిలో ఎలాంటి పనులు చేపట్టాలన్నా ముందుగా గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోవల్సి ఉన్నప్పటికి అలాంటిదేమి లేకుండానే పనులు చేపట్టడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు.

# వాహనాలు జాగ్రత్తగా నడపాలి

■ ఎస్.ఐ క్రాంతి కుమార్ పాటిల్



**ఝరాసంగం జనవరి 21 సిరి న్యూస్ :** రహదారి భద్రతపై అవగాహన కల్పించే 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఝరాసంగం మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఝరాసంగం ఎస్.ఐ క్రాంతి పాటిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఆటో డ్రైవర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రాణాలు పణంగా పెట్టవద్దు ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల డ్రైవర్ల ప్రాణాలతో పాటు, వారిని నమ్ముకుని ప్రయాణించే సామాన్య ప్రజల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. "మిమ్మల్ని నమ్ముకుని ఆటో ఎక్కే ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు .మద్యం తాగి వాహనాలు నడుపుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదుఅన్నారు.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు మద్యం సేవించి వాహనం నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, రవాణా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతి డ్రైవర్ లు తమ కుటుంబాలను, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఎస్.ఐ 2 నారాయణ, పోలీస్ సిబ్బంది,వాహనదారులు పాల్గొన్నారు.



# పేటలో మార్కండేయ జయంతోత్సవాలు

**సదాశివపేట. జనవరి 21. (సిరి న్యూస్)** శ్రీ ఈశ్వర మార్కండేయ జయంతి సందర్భంగా తూర్పు నిర్మల జగ్గారెడ్డి ఈశ్వర మార్కండేయుణుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగుల పోటీలు నిర్వహించారు, ముగ్గులపోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ దైవ సేవ చేయడం అనేది చాల అదృష్టం అని, ఇలాంటి అదృష్టం గుడి చైర్మన్ అయిన వెంకన్న బాబు (లడ్డు) కు దొరకడం చాల సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులాభాందవులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సి డి సి చైర్మన్ రాంరెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అంజన్న,మండల అధ్యక్షులు సిద్దన్న,పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ,చిరు,ప్రేమ్,రాములు,శంకర్ గౌడ్, పద్మశాలి నాయకులు మునిపల్లి విశ్వనాథం,మేకల జనార్ధన్,అంబయ్య,శివ కుమార్, పసుకంటి రజనీకాంత్,యెన్నం మల్లేశం,మాదాసు నరేష్, చిలువేరి వెంకన్న ఆలయ డైరెక్టర్లు మాణిక్యం,రామకృష్ణ,అనిత,హరికృష్ణ,వీరేశం పంతులు, లోపలి కోట కుల దైవ అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ, పోల మనోహర్, లోపలి కోట హనుమాన్ మందిరం ఆలయ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

■ ఎస్పీ పరితోష్ పంకజ్






**జహీరాబాద్ జనవరి 21 ( సిరి న్యూస్)** ప్రమాద రహిత జిల్లాగా సంగారెడ్డిని తీర్చిదిద్దడమే లక్ష్యంగా అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా జహీరాబాద్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్అలైవ్ అవగాహన సదస్సుకు ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లాలో రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా వాహనాలు నడపడంతో ఏటా 400 మందికి పైగా మృతి చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బైకులు నడిపేటప్పుడు హెల్మెట్, కారు డ్రైవర్లు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని సూచించారు. జహీరాబాద్ డివిజన్ లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీసు సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేశారు. సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి కవితాదేవి, ఆర్డీవో దేవు, డి.ఎస్.పి సైదా నాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బీరంగూడ పట్టణంలో నగర సంకీర్తన

**అమీన్ పూర్, జనవరి 21 (సిరిన్యూస్) :** అయోధ్య పట్టణంలో శ్రీ రామచంద్ర మూర్తి వారి బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ జరిగిన పుణ్యదినాన్ని పురస్కరించుకొని బీరంగూడ పట్టణ పురవీధుల గుండ ఈ గురువారం సాయంత్రం 4.30 గంటల నుండి నగర సంకీర్తన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని బీరంగూడలోని అన్ని హనుమాన్ మరియు ఇతర దేవాలయాల కార్యవర్గాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ప్రతి దేవాలయం నుండి భక్తులు రామ భజనలతో, కోలాట నృత్యాలతో ఊరేగింపుగా బయలుదేరి వందనాపురి రామాలయం వరకు నగర సంకీర్తన నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శ్రీ రాముల వారికి పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు.పటేల్ గూడలోని దేవాలయాల భక్తులు ముందుగా బీహెచ్ఈఎల్ మెట్రో ఎన్క్లేవ్ లోని పంచముఖ హనుమాన్ దేవాలయం చేరుకొని, అక్కడి నుండి ప్రధాన రహదారి మీదుగా వందనాపురి రామాలయం వరకు ఊరేగింపుగ సాగనున్నారు. అలాగే నవ్య రోడ్, రాఘవేంద్ర కాలనీ, తులసివనం, బీరంగూడ గ్రామం తదితర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు మార్గమధ్యంలో లేదా నేరుగ రామాలయాన్ని చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రసాదాల పంపిణీ, ట్రాఫిక్ నియంత్రణ, భజన కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఆ రోజు పని దినం కావడంతో శ్రీరామ భక్తులందరూ తమ సమయాన్ని సర్దుబాటు చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

# బీజేపీ నూతన కార్యాలమం ప్రారంభోత్సవం



**జహీరాబాద్ జనవరి 21 (సిరి న్యూస్) :** ఈరోజు జహీరాబాద్ పట్టణ కేంద్రంలో నూతనంగా బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి జహీరాబాద్ మునిసిపల్ ప్రబారి పైడి ఎల్లారెడ్డి .. పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పార్టీ కోసం పని చెయ్యాలి, మునిసిపల్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు సైనికుల పని చెయ్యాలనీ ఎలాగైనా జహీరాబాద్ మునిసిపల్ చైర్మన్ పదవి కైవసం చేసుకోవాని కోరడం జరిగింది. పైడి ఎల్లారెడ్డి గారితో పాటు పెద్దలు MLC అంజి రెడ్డి , జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి , జహీరాబాద్ మాజీ MP బీబీ పాటిల్ , జహీరాబాద్ కన్వీనర్ సుభాష్ రెడ్డి , విజయేందర్ రెడ్డి , కృష్ణారెడ్డి , భాస్కర్ రెడ్డి , పందు రంగా రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , బిజెపి ముఖ్య నాయకులు, రాష్ట్ర నాయకులు, మునిసిపల్ వార్డు లో బరిలో ఉన్న ఆశావాహులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు..

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.